


# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 11 సెప్టెంబర్ 2025 పేజీలు : 13


# యూరియా కొరత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే



రైతులకు కావాల్సినంత యూరియాను అంచనా వేయటంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు అన్నారు. జిల్లా పార్టీ కార్యక్రమంలో బుధవారం నాడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం స్పదించకపోవడం మూలంగానే సమస్య తలెత్తిందని, యూరియా కొరత ఉందన్న ఉద్దేశ్యంతో కొంతమంది అవసరాలకు మించి యూరియా తీసుకెళ్లడం కూడా పరిస్థితికి కారణం

# గుణాత్మక విద్యను అందించాలి

విద్యార్థులకు విద్య పట్ల ఆసక్తి, సమాజం పట్ల గౌరవం కలిగేలా విద్యార్థులకు చక్కటి గుణాత్మకమైన విద్యను అందించాలని సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు నిత్యం పౌష్టికాహారం అందించాలని, నాణ్యమైన విద్యను అందించాలన్నారు.






అందరం కలిసి ముందుకు నడిస్తేనే భావితరాల అభివృద్ధి సాధ్యపడుతుందని మన జాతి యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయిలోకి రావాలంటే పార్టీలకతీతంగా ఏకమై అన్ని వర్గాలను కలుపుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాల్సిన అవసరం ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

## మరాఠా ఉద్యమ స్ఫూర్తితో

# ముందుకు వెళ్దాం

-భావి తరాల కోసం కలిసి నడుద్దాం..
-రాజ్యాధికారం వస్తేనే జాతి అభివృద్ధి..
-స్థానిక ఎన్నికల్లో అన్ని పార్టీలు జనాభా ప్రకారం సీట్లు ఇవ్వాలి...
-ముదిరాజుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది..
-మత్స్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ కృషి..
-మన ఓట్లతో పాటు అన్ని వర్గాలను కలుపుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం..
డిమాండ్ల సాధనకు అన్ని సంఘాలతో జెఏసి
: నీలం మధు ముదిరాజ్.. ఉమ్మడి కరీంనగర్ లో టిఎంపిఎస్
బహిరంగ సభ... వేలాదిగా హాజరైన జనం..
భారీ ర్యాలీతో నీలంకు ఘన స్వాగతం..

# కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి

తక్షణమే జీవో ల సవరణ చేయాలి,కొత్త జీవో లు ఇవ్వాలి

యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



**జహీరాబాద్, సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )**కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26వేలకు పెంచాలని చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని, అనేక పరిశ్రమల్లో చట్టపరమైన సౌకర్యాలు కల్పించకుండా కనీస వేతనాలు ఇవ్వకుండా పెరిగిన ధరలకను గుణంగా వేతనాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెంచ కుండా కార్మికుల పోట్టగొడుతూ శ్రమదోపిడి చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాజ మాన్యాలకు తొత్తులుగా మారి కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నాయని సిఐటియు పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్ మహిపాల్ అన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల జహీరాబాద్ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాలకు తోత్తులుగా మారి పెద్ద ఎత్తున కార్మికుల శ్రమను దోచు కుంటున్నాయని అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకుండా యాజమాన్యాలకు అనుకూలం గా వ్యవహరిస్తూ కార్మికుల శ్రమ దోపిడీ చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని చట్ట పర మైన సౌకర్యాలు కల్పించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల సీఐటీయూ నాయకులు నరేష్, రాజేందర్, సందీప్ రెడ్డి, రవి, వాహబుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాత సామాజిక సేవకర్త దారం ఓం ప్రకాష్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం.



**కల్హే ర్. 10. సెప్టెంబర్ ట ప్రజా జ్యోతి ఊ సంగారెడ్డి జిల్లాలోని** నారాయణఖేడ్ పట్టణంలోని నోవ ఆసుపత్రిలో బుధవారం సామాజిక కార్యకర్త, బ్లడ్ డోనర్స్ సభ్యుడు దారం ఓం ప్రకాష్ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖేడ్. కల్హే ర్. సిర్గాపూర్. నిజాంపేట్. తదితర పు మండలం కు చెందిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.పట్టణంలోని విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ జి. సురేష్ గౌడ్ రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. అలాగే రక్తదానం చేయడం ఒక గొప్ప సేవగా పేర్కొంటూ, జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన సామాజిక సేవకర్త ఓం ప్రకాష్కు అభినందనలు తెలిపారు. రక్త దానం చేయండి ఒక నిండు ప్రాణాన్ని బ్రతికించండని నినాదంతో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ప్రముఖ రక్తదాన సంఘ సేవకుడు దారం ఓం ప్రకాష్ పిలుపునిచ్చారు

# అక్రమ రవాణా 311 క్వింటల్ల ప్రభుత్వ రేషన్ బియ్యం పట్టివేత




**జహీరాబాద్, సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )** బుధవారం ఉదయం సుమారు 11:00 గంటలకు, మద్గి గ్రామ శివర్ల లో గల ఆర్ టి ఏ చెక్ పోస్ట్ వద్ద అక్రమంగా రవాణా చేస్తున్న, లారీ నెంబర్ జీజే 37టి 9543 ని ఆపి తనిఖీ చేయగా అందులో, ప్రభుత్వం పేద ప్రజలకు సరఫరా చేసే రేషన్ బియ్యం కలవు. నేరస్తులు 1) చేవ్వ భాస్కర్ 2) రమేష్ ఖజారియా తండ్రి కర్షన్ ఖజారియా వయస్సు 40 సం వృత్తి వ్యాపారం/ డ్రైవరు కులం సత్వర్ నివాసం ప్లాట్ నెంబర్ 2 విస్టా రన్ -4 కళ్యాణపూర్, కాంబలియ దేవభూమి ద్వారఖా జిల్లా గుజరాత్ రాష్ట్రం 361315 ఇద్దరు కలిసి శంకర్ పల్లి పరిసర ప్రాంతల రేషన్ వినియోగ దారుల నుంచి తక్కువ ధరలకి కొనుగోలు చేసి అధిక దరలకు అమ్ముటకు గుజరాత్ రాష్ట్రానికి కి జాతీయ రహదారి - 65 గుండా అక్రమంగా ఎటువంటి రశీదు పత్రాలు లేకుండా రవాణా తరలిస్తుండ గా పోలిస్ వారు సివిల్ సప్లాయ్ అధికారు లు కలిసి వారిని పట్టుకొని లారీ మరియు 311.20 క్వింటల్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి విచారణ ప్రారంబించానైనది. ఇట్టి రేషన్ బియ్యం విలువ. 9,95840/- కలదు అని కే.రాజేందర్ రెడ్డి, ఎస్ఐ చిరగ్పల్లి తెలిపారు.

## సెప్టెంబర్ 13న నిర్వహించే లోక అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్

మధుసూదన్ రెడ్డి ఎస్



**కల్హే ర్. 10. సెప్టెంబర్ట ప్రజా జ్యోతిఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పరిష్కారం కానీ సమస్యలతో సతమతమై కేసుల ద్వారా కష్ట నష్టాలకు పాలవుతున్న వారికి లోకదాలత్ దేశమంతటా నిర్వహించబడుతుంది కావున కక్షిదారులు. సెప్టెంబర్ నెలలో జరిగే 13న జరగనున్న లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ పంకజ్ పరితోష్ అన్నారు . మండలాలు చెందిన రాజీ పడే కేసులు ఉన్నవారు సమీప పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి . లోక్ అదాలత్ ద్వారా కేసుల్లో రాజీ చేసుకోవడం వల్ల కక్షలు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు. క్రిమినల్, సివిల్, ఆస్తి వివాదాలు, కుటుంబ, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులను ఈ అదాలత్లో పరిష్కరించుకోవచ్చని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుసూదన్ రెడ్డి. ఎస్.

## అగ్రిసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంక్ సాధించిన ప్రజ్ఞ శ్రీ.....



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** తెలంగాణ ప్రభుత్వం ప్రొపెసర్ జయశంకర్ అగ్రికల్చర్ విశ్వ విద్యాలయం నిర్వహించిన 2025- 26 అగ్రిసెట్ ఫలితాలలో మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలానికి చెందిన బి. ప్రజ్ఞ శ్రీ రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు ను సాధించింది. నిన్న తెలంగాణ ప్రభుత్వం బి. ఎస్. సి అగ్రికల్చర్(అగ్రిసేట్) ఫలితాలను విడుదల చేయగా రాష్ట్రస్థాయి మొదటి ర్యాంక్ సాధించగా తన తల్లి దండ్రులు పల్లవి శంకర్ గౌడ్ తోటి సోదరీమణుల ప్రోత్సాహంతో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించానని అన్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజ్ఞ శ్రీ కి అభినందించారు.....

## ఎంపీటీసీ, జడ్పీటీసీ తుది ఓటర్ల జాబితా విడుదల

ఎంపీడీవో ఉమాదేవి



**వెల్దుర్తి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 10** ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల తుది ఓటర్ల జాబితాను బుధవారం వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమాదేవి విడుదల చేశారు. ఈ సందర్భంగా భాగంగా ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ వెల్దుర్తి మండలలో 24,952 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 11990, 12, 962 స్త్రీలు ఉన్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీవో నవీన్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రిజర్వాయర్లతో ప్రతి ఇంటికి స్వచ్ఛ జలాలు

-పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్ పూర్ బంధం కొమ్ములో నూతన రిజర్వాయర్ నుండి మంచినీటి సరఫరా ప్రారంభం..

-హాజరైన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి..



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నూతన రిజర్వాయర్ల నిర్మించడంతోపాటు.. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన జలాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము, శ్రీకృష్ణ బృందావన్ కాలనీలో 11 కోట్ల 32 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 2 మిలియన్ లీటర్ల గి ఎల్ ఎస్ ర్ రిజర్వాయర్ పైపులైన్ వ్యవస్థను బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సుమారు 300కు పైగా కాలనీలతో అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తున్న అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్యకు ఇబ్బందులు తలెత్తకుండా ఐదు రిజర్వాయర్లు నిర్మించామని తెలిపారు. నూతన కాలనీలలో సైతం మంచినీటి పైపులైన్లు వేయడంతో పాటు ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. నీటి కొరతకు ప్రత్యేకగా నిలిచి అమీన్ పూర్ మున్సిపాలిటీలో నేడు ప్రతి ఇంటికి మంచినీరు అందించిన ఘనత తమకే దక్కుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పూర్తి సహాయ సహకారాలతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సుబ్బారాయుడు, డీజీఎం చంద్రశేఖర్, ఏఈ పూర్ణేశ్వరి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించవద్దని నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలో గిరిజనుల నిరసన



**కల్హే ర్. 10.సెప్టెంబర్.ట ప్రజా జ్యోతిఈ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ మండల మాజీ జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో కల్హే ర్. నిజాంపేట్. నాగలిగిద్ద సిర్గాపూర్. మనోహర్. కంగటి. న్యాల్కల్ తదితరాల మండలాలకు చెందిన లంబాడాల సమితి ఆధ్వర్యంలో. లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించవద్దని బుధవారం నారాయణఖేడ్ నియోజకవర్గం లో నిరసన కార్యక్రమం చేపట్టారు ఆయన మాట్లాడుతూ మాజీ ఎంపీ సోయం బాపూరావు మరియు తెల్లాం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే మరియు నాయకులు లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసినారు ఈ పిటిషన్ పై సుప్రీంకోర్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు కూడా ఇవ్వడం జరిగింది వారిని కాంగ్రెస్ పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయవలసిందిగా కోరారు ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు చెప్పుల దండలు వేసి గాడిదలపై ఊరేగింపి దిష్టిబొమ్మలు దహనం చేసినారు లంబాడాలను రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో చేర్చారు కానీ ఈ కాంగ్రెస్ నాయకులు మరియు ప్రభుత్వం లంబాడాలను ఎస్టీ జాబితాలోంచి తొలగించి వారికి తీవ్ర అన్యాయాన్ని చేయాలని చూస్తున్నారు.ఓ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ శ్రీ సురేష్ కుమార్ షెట్కర్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి లంబాడోళ్ళ పక్షాన పోరాడవలసిందిగా కోరారు. లంబాడాల రిజర్వేషన్లను తొలగించిన ఎడల తీవ్ర అన్యానికి లోనవుతారని మరియు 70 మంది ఎమ్మెల్యేలను, 8 మంది ఎంపీలను గెలుపోటములపై ప్రభావం చేసే సత్తా లంబాడలకు కలదు అన్నారు మొత్తం తెలంగాణ రాష్ట్రంలో 12లక్షల పైచీలుకు జనాభా ఉందన్నారు వెంటనే వారి పిటిషన్ వెనక్కి తీసుకొని లంబాడాలకు న్యాయం చేయవలసిందిగా కోరారు రాష్ట్రంలో ప్రతి గెలిచిన నాయకునికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన హక్కును చేరిపివేయాలని చూసే పనికిమాలిన నాయకులకు ఎవరు ఇచ్చిన హక్కు అని వారు నిలదీశారు. లేదంటే రాష్ట్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి నాయక్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, రాజు నాయక్, సర్దార్ నాయక్, రాజు నాయక్, మాజీ సర్పంచ్ సంతోష్ నాయక్, శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొన్న, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**కల్హే ర్. 10.సెప్టెంబర్. ట|ప్రజా జ్యోతి ఈ** సంగారెడ్డి జిల్లాలోని మండల పరిధిలోని బాదల్ గావ్ గ్రామ ఉపాధ్యయులు స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం ఆర్. అంజయ్య గారి పదవి విరమణ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొని వారి దంపతులకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానం చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా అంజయ్య కుటుంబ సభ్యులకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు మరియు ఆర్. అంజయ్య ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలు ఎప్పుడు మర్చిపోనివని ఉపాధ్యాయ పదవిరమణ పొందిన తర్వాత కూడా వారు సామాజిక కార్యక్రమాలలో మరియు నేటి తరం పిల్లలకు యువత భవిష్యత్తు కొరకు తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఇలానే అందివ్వాలని ఎమ్మెల్యే వారిని కోరారు వారితో పాటు తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

## నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ వినతి సమస్యలు పరిష్కారం



**కల్హే ర్. 10.సెప్టెంబర్. ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ వినతిపై, ముస్లిం శ్మశానవాటికలో చెట్లను కొట్టివేసి సమాధులపై పడేసిన చెట్లను నారాయణఖేడ్ మునిసిపల్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, శ్మశానవాటికలో పిచ్చి ముక్కలు, తొలగించి, విద్యుత్ దీపాలను సక్రమంగా ఏర్పాటు చేసి, శ్మశానవాటికలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్, మునిసిపల్ కమిషనర్‌ను కోరారు. అదనంగా, తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, శ్మశానవాటికలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అహ్మద్, సల్మాన్ పటేల్, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**వెల్దుర్తి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 10** వెల్దుర్తి మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గౌరీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం రజాకార్ల ఉద్యమం, భూస్వామ్య పెత్తందారుల విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన ఘనత చాకలి ఐలమ్మదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట లో బిజెపి నాయకుల సంబరాలు.



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిఃభారతదేశ ఉపరాష్ట్రపతిగా ఎన్ డి ఏ అభ్యర్థి రాధాకృష్ణన్ గెలుపొందడంతో బుధవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద మండల బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు.. పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచ కాల్చడంతో పాటు నాయకులు ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్.. నాయకులు సుధాకర్ ఏం కృష్ణ.. భూషణం రాజు ఎర్ర శ్రీహరి. అనిల్ ,తదితరులు పాల్గొన్నారు....

# మరాఠా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్దాం..

-భావి తరాల కోసం కలిసి నడుద్దాం..
-రాజ్యాధికారం వస్తేనే జాతి అభివృద్ధి..
-స్థానిక ఎన్నికల్లో అన్ని పార్టీలు జనాభా ప్రకారం సీట్లు ఇవ్వాలి...
-ముదిరాజుల
అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది..
-మత్స్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ కృషి..
-మన ఓట్లతో పాటు అన్ని వర్గాలను కలుపుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం..
డిమాండ్ల సాధనకు అన్ని సంఘాలతో జెఏసి
: నీలం మధు ముదిరాజ్..
ఉమ్మడి కరీంనగర్ లో టిఎంపిఎస్
బహిరంగ సభ...
వేలాదిగా హాజరైన జనం..
భారీ ర్యాలీతో నీలంకు ఘన స్వాగతం..



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** అందరం కలిసి ముందుకు నడిస్తేనే భావితరాల అభివృద్ధి సాధ్యపడుతుందని మన జాతి యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయిలోకి రావాలంటే పార్టీలకతీతంగా ఏకమై అన్ని వర్గాలను కలుపుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాల్సిన అవసరం ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం కరీంనగర్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి టిఎంపిఎస్ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు టి యం పి ఎస్ పని చేస్తుందని అన్నారు, ఉద్యమాలకు పురిటిల్లైన కరీంనగర్ లో వారు బహిరంగ సభ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రధానంగా ముదిరాజుల దీర్ఘ కాలిక డిమాండ్లు అయినా బి సి డి నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియతో పాటు ముదిరాజ్ జాతి బిడ్డలను రాజకీయంగా చైతన్యం చేసే ప్రక్రియలో భాగంగా టిఎంపిఎస్ పనిచేయడం అభినందనీయమన్నారు. మన భావితరాలకు బంగారు భవిష్యత్తు అందించాలంటే మనమంతా ఏకమవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. ముదిరాజ్ జాతి మనగడం కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒక్క తాటిపైకి వచ్చి ఉద్యమించాలని కోరారు. అందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను చేధించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా సర్పంచులు గా రాణించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పది నుంచి 15 మంది ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మన జాతి బిడ్డలు పోటీ చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. మన హక్కుల సాధన తో పాటు రాజకీయంగా మన జాతి బిడ్డలు రాణించాలంటే అన్ని సంఘాలు రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు మేధావులు మిగిలిన సబ్బండ కులాల మద్దతు తీసుకుని అన్ని వర్గాలను కలుపుకొని రాజకీయంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. మరాఠా ఉద్యమ స్ఫూర్తితో సౌత్ ఇండియాలోని మత్స్యకారులంతా ఏకమై ఉద్యమిస్తే మన జనాభాకు తగ్గట్లు రిజర్వేషన్ సాధించుకోవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ కాకుండా ముదిరాజుల కు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో మన ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చే ప్రక్రియ ను ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. అందుకుగాను త్వరలో మన జాతి మేధావులు, వ్యాపారులు, సంఘాలతో కలిసి ముఖ్యమంత్రిని కలుద్దామని అన్నారు. అదేవిధంగా మత్స్యకారులకు పెన్షన్ అందించే విధంగా కృషి చేస్తానన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. మన జాతి బిడ్డలకు ఎప్పుడు ఎలాంటి సహకారం కావాలన్నా ముందుండి అందించడానికి తను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్, మత్స్య సహకార సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొలిపాక నరసయ్య,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూనంచుల మహేందర్, కొలిపాక శ్రీనివాస్, టీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి ఉప్పర వేణి రంజిత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాషబోయిన శేఖర్,కీసర సంపత్,జిల్లా మత్స్య సహకార సంఘాల చైర్మన్ పిట్టల రవీందర్, వైస్ చైర్మన్ కుమారస్వామి, సిరిసిల్ల అధ్యక్షులు చుక్కల రాము, సిద్దిపేట అధ్యక్షులు చెందు శ్రీనివాస్, టీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి జోగిని రవి, ఉపాధ్యక్షులు అట్టెం రమేష్, అశోక్, బోయిన దేవరాజు, కార్యదర్శి రవి, ప్రవీణ్, నరసింహులు, పండుగ స్వామి, వేలాదిగా పాల్గొన్న మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు..

# డబుల్ రోడ్డు త్వరలోనే మంజూరు అవుతుంది

-జిల్లా ఉపాధ్యక్షులు పత్రీ రామకృష్ణ



**కల్హే ర్. 10.సెప్టెంబర్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు మండల అనుసంధానం చేస్తూ ముడుగుంటలు నుండి సిర్గాపూర్, చాప్టటకేఉ గ్రామానికి డబుల్ రోడ్డు పనులను త్వరలో ప్రారంభిస్తారని - బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సింధు దశరథ్ తెలిపారు ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ మండలంలోని ముడుగుంటలు నుండి సంజీవనరావుపేట మీదుగా సిర్గాపూర్ నుండి చాప్ట టకే గ్రామానికి డబుల్ రోడ్డు మంజూరు చేయాలనీ గతంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కి గతంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప ద్వారా వినతి పత్రం ఇవ్వడంతో ఇప్పుడు మంజూరు అయందుకు బండి సంజయ్ కృషి చేస్తున్నారని బీజేపీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ, మండల అధ్యక్షులు దశరథ్ సంజీవనరావుపేట గ్రామ తాజామాజీ సర్పంచ్ ఎంబారి విఠల్ అన్నారు.అలాగే నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న రోడ్లకు కూడా త్వరలోనే గ్రామ సడక్ యోజన ద్వారా రోడ్లు వేసేందుకు కూడా మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్,ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సహకారంతో గ్రామ సడక్ యోజన ద్వారా నారాయణఖేడ్ నుండి అనంతసాగర్, బంద్రంపల్లి కి కూడా రోడ్డు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువమోర్చ అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్,మండల ప్రధాన కార్యదర్శి కానికేందర్ మండల ఉపాధ్యక్షులు నవీన్,మేకల జ్ఞానేశ్వర్, యువ మోర్చా మండల అధ్యక్షులు భూంరాజ్, విష్ణు,యాదగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన శ్రీ సాయి చైతన్య స్కూల్ విద్యార్థులు....



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** పెద్ద శంకరంపేట కేంద్రంలోని శ్రీ సాయి చైతన్య స్కూల్ విద్యార్థులు వివిధ క్రీడలు లో జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విగ్రాం గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ ఈ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన అండర్ 14 మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి జరిగిన పోటీల్లో వాలీబాల్ లో పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని సాధించగా జిల్లా స్థాయిలో వివిధ విభాగాలకు జరిగే క్రీడా పోటీలకు శ్రీ సాయి చైతన్య విద్యార్థులు ఏ మనోజ్, ఎస్.కె అర్మాన్ ,కార్తీక్, ఏం అఖిలేష్ నాయక్ ఎంపికయ్యారు అని అన్నారు.. జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్ విగ్రం భూనేశ్వర్ గౌడ్, విగ్రం శ్రీకర్ గౌడ్, అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉన్ని కృష్ణన్, రసజ్ఞ, పీఈటి నవీన్, తదితరులు పాల్గొన్నారు...

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం పనులు ప్రారంభం

-తల్లి దీవెనలతో ఆలయ ఆవరణలో
వేసిన బోరుబావిలో పుష్కలంగా నీరు



**అందోలు, సెప్టెంబర్10, (ప్రజా జ్యోతి):** జోగిపేట పట్టణంలోని ముదిరాజ్ సంఘం ఆవరణ లో బుధవారం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం కొరకు పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు. సుమారు రూ. 60లక్షల వ్యయంతో ఈ ఆలయ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పట్లూరి శివశేఖర్, యూత్ అధ్యక్షులు డాకూరి శివశంకర్, ప్రధాన కార్యదర్శి తుపాకుల సునీల్ కుమార్ తెలిపారు. ఈ ఆలయ నిర్మాణం రాబోవు 6నెలల లోపల పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన నిధులను దాతల నండి విరాళాలు సేకరించి గుడి నిర్మాణానికి ఉపయోగిస్తామని అన్నారు. ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ముదిరాజ్ కులస్తులు, పెద్దలందరూ తమకు తోచిన విధంగా తమ వంతు సహాయ సహకారాలను అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఆలయ నిర్మాణానికి నీటి అవసరాలు తీర్చడానికి సంఘం ఆవరణలో బోర్ వేయడం జరిగిందని, ఆ పెద్దమ్మ తల్లి దయ వల్ల బోరు బావిలో పుష్కలమైన నీళ్ళు వచ్చినట్లు తెలిపారు. ఈ విషయమై సంఘం సభ్యులంతా ఆనందోత్సవాలు వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ఉలువల మణయ్య, సత్తయ్య, ఉలువల వెంకటేశం, నర్రా నాగేష్, ప్యాలాల శంకర్, అల్లే యాదగిరి, చిన్న, డాకూరి రాజేష్, పెద్దన్న సంతోష్, బూతపల్లి సత్యం, గడ్డమీది శ్రీశైలం, ఏర్పుల శివయ్య, రమేష్, అల్లే కృష్ణ, మదారి నాగరాజ్, చింతకుంట సంతోష్, రాము, పవన్, అశోక్, రాములు మేస్త్రి తదితరులు పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి కార్యక్రమం

**సంగారెడ్డి , సెప్టెంబర్ 10 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-** దసంగారెడ్డి పట్టణంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ – తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ ఒక మహోన్నతమైన స్థానాన్ని సంపాదించారు. ఆమె పోరాట స్ఫూర్తి, ధైర్యం ఈ తరానికి ఆదర్శం. తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవడం ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ సందర్భముగా టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తొలి భూ పోరాటానికి నాంది పలికిన సాహసవనిత. రజాకర్ల అరాచకాలకు ఎదురొడ్డి ఎర్రజెండా పట్టి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారు. అలాగే, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా అమ్మాయిలకు ఉన్నత విద్యలో కొత్త అవకాశాలు కల్పించిందని చెప్పారు. చాకలి ఐలమ్మ



సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి జగదీష్, జిల్లా టీజీవో అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ్, సంగారెడ్డి తహసీల్దార్ జయరాం, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేష్, వెనుకబడిన తరగతుల జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్, జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు కూన వేణు, రజక సంఘ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ గౌస్ చిస్తీ నియామకం.

**కల్హే ర్ 10.సెప్టెంబర్ ట(ప్రజా జ్యోతి ఊ సంగారెడ్డి జిల్లా లోని** నారాయణ్ ఖేడ్ నియోజకవర్గ ప్రాంతీయ కార్యాలయం లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జాతీయ అధ్యక్షులు మహతాబ్ రాయ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఇండియా ఇన్చార్జి బి సర్వేందర్ వారి ఆదేశానుసారంగా ఈ రోజు బుధవారం రోజున నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా రాష్ట్ర కార్యదర్శి గౌస్ ఛిస్తి కి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీమ్ నియమించారు నేషనల్ హ్యూమన్ రైట్స్ కార్యదర్శిగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన మొహమ్మద్ గౌస్ చిస్తీ



ను నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ స్టేట్ చైర్మన్ అబ్దుల్ రహీం పేర్కొన్నారు. గత సంవత్సరం నుండి రాష్ట్ర కార్యదర్శిగా పలు కార్యక్రమాలు చేసి మెంబర్షిప్ పెంచి వివిధ మండలాలలో కమిటీ లు ఏర్పాటు చేయడం జరిగింది సంఘంలో రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించుటకు తన వంతు కృషి చేయడం జరిగిందని అందుకోసం సమాజసేవకు మరింత కృషి చేయడానికి, జిల్లాలో మెంబర్షిప్ లు పెంచి ప్రతి మండలాలలో, డివిజన్లలో, జిల్లాలో పూర్తి స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయడానికి నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా నియమించడం జరిగిందని రాష్ట్ర చైర్మన్ రహీం తెలిపారు. గౌస్ చిస్తీ మాట్లాడుతూ తనపై నమ్మకముతో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీమ కు అభిమానులకు అభిలాషలకు నాపై నమ్మకం ఉంచుకున్న వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ వారికి సేవ చేస్తానని తెలపడం జరిగింది

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నందా రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 10: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావ్ ను బుధవారం మెదక్ జిల్లా సీనియర్ నేత నందా రెడ్డి హైదరాబాద్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నందారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. రాంచందర్ రావ్ నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీ దూసుకెళ్తుందాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఎండగడుతూ మోడీ సర్కార్ ప్రవేశపెట్టే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యారని విమర్శించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని




దీమా వ్యక్తం చేశారు.

## షాపింగ్ మాల్ ను ప్రారంభించిన "మైనంపల్లి హనుమంతరావు"



**తూప్రాన్ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 10** తూప్రాన్ మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన స్మార్ట్ షాపింగ్ మాల్ ను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్మార్ట్ షాపింగ్ మాల్ యాజమాని సయ్యద్ జమీల్ మైనంపల్లి హనుమంత రావును ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ నూతన గా చైర్మన్ నరసింహారెడ్డి



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల కేంద్రంలోనీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ గా ధర్మారం గ్రామానికి చెందిన బాగారెడ్డిగారి నరసింహారెడ్డి బుధవారం రోజున నియమితులయ్యారు. మెదక్ కరుణాకర్ చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు ఆకులపల్లి పాపయ్య, పులి సత్యనారాయణ, సర్వాణి లక్ష్మి చిన్న మల్లేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ , జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి ,మెదక్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ మజార్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి ,ఎస్టీ సెల్ అధ్యక్షులు సేవాలాల్, అవినాష్, శేఖర్ రెడ్డి, మానయ్య, సత్య గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జావెలిన్ త్రో లో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ కు ఎంపికైన అంబటి రాజు

**సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)** 2026 ఫిబ్రవరి లో డెహ్రాడూన్ లో జరగబోయే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ కి అంబటి రాజు ఎంపికయ్యాడు. సిద్దిపేట అర్బన్ మండలం తడ్కపల్లి కి చెందిన అంబటి రాజు మంగళవారం హైదరాబాద్ జింఖానా గ్రౌండ్ లో



జరిగిన స్టేట్ లెవెల్ సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ జావెలిన్ త్రో ఈవెంట్ లో అంబటి రాజు గౌడ్ మొదటి స్థానం లో నిలిచాడు. ప్రస్తుతం అంబటి రాజు గౌడ్ వ్యవసాయ శాఖ లో పని చేస్తూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు వద్ద పి ఎ గా పని చేస్తున్నాడు.

# పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారి 40వ వర్ధంతిని నివాళులర్పించిన సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**సంగారెడ్డి, సెప్టెంబర్ 10 ,ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-**ఏపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారి 40వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్ వద్ద గల ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి బీసీ సంక్షేమ సంఘం నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు శ్రీ ప్రభు గౌడ్ మాట్లాడుతూ ఐలమ్మ ఒక సామాన్య కుటుంబంలో పుట్టి తన జీవితాన్ని ఎదురొడ్డి నిరంకుశ నిజాం ప్రభుత్వాన్ని ఎదుర్కొంది మరియు భూమి కోసం భుక్తి కోసం పోరాడింది అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామి మరియు కార్యనిర్వాహక అధ్యక్షులు వెంకటేశం



కార్యదర్శి సుధాకర్ గౌడ్ రాష్ట్ర చాకిరేవు దెబ్బ కార్యదర్శి మద్దికుంట కొండల్ జిల్లా నాయకులు గౌరీశ్వర్ఎం శ్రీనివాస్ కార్యదర్శి జి మల్లేష్ యాదవ్ పాండురంగం వినయ్ ఆంజనేయులు మహిళా నాయకురాలు మంగా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# రాజీయే.. రాజమార్గం

**ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్**

**కక్షిదారులు సద్వినియోగించుకోవాలి**

**సివిల్ జడ్జి,న్యాయమూర్తి: హేమలత**

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) ఈనెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగించుకోవాలని నర్సాపూర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్, న్యాయమూర్తి హేమలత పేర్కొన్నారు. బుధవారం నర్సాపూర్ కోర్ట్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు ఉద్దేశించి న్యాయమూర్తి మాట్లాడారు.. గ్రామీణ ప్రాంతాల్లో క్షణికావేశంలో ఇరు వర్గాలు తగాదా పడి కోపతాపాలు పెంచుకొని పరస్పరం కేసులు నమోదు చేయించుకుని కోర్టు చుట్టూ తిరుగుతూ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా రాజీ కుదుర్చుకునేందుకు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకోవాలన్నారు. అసిస్టెంట్ పబ్లిక్



ప్రాసిక్యూటర్ రాఘవేందర్, ప్రభుత్వ సహాయ న్యాయవాది సుధాకర్, స్థానిక ఎస్సై లింగం, శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, చిలక చెదు ఎస్సై నర్సింలు, న్యాయవాది స్వరూప రాణి, సీనియర్ న్యాయవాది సత్యనారాయణ, సాయిరాం, న్యాయవాదులు, లీగల్ సర్వీసెస్ కోర్టు సిబ్బంది, కోర్ట్ పోలీస్ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కె హైమావతి**

**కొండపాక సెప్టెంబర్ 10...** ప్రజా జ్యోతి .... రైతులు భూ సమస్యలపై చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి రెవెన్యూ అధికారులను సూచించారు .బుధవారం కొండపాక మండలంలోని సమీకృత కార్యాలయ సముదాయంనీ జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి పెండింగ్ అప్లికేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో



పరిశీలించారు. భూ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం అమలులో ప్రజల నుంచి భూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి వేగంగా పరిష్కరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియలో అన్ని శాంక్షన్ ఇండ్లు 100% గ్రౌండింగ్ కావాలని ఆదేశించారు. కట్టుకోడానికి సుముఖంగా లేనివారికి నోటీస్ ఇచ్చి పేరు తొలగించి మరొక లబ్ధిదారులకు మంజూరు చెయ్యాలని తెలిపారు. అలాగే ఆయా స్థాయిలో పే మెంట్, ఫోటో క్యాప్చర్ చేసి అప్లోడ్ పెండింగ్ వివరాల గూర్చి ఆరా తీశారు. నిర్మాణం లో ఉన్న ఇల్లు వేగంగా పూర్తి అయ్యేలా రోజు పర్యవేక్షణ చెయ్యాలని ఎంపీడీవో ని ఆదేశించారు. సమావేశంలో తహసిల్దార్ శ్యామ్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ

**జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్**

**మెదక్ ( ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 10:** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా



మల్లేష్ గౌడ్ అన్నారు. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎమ్మెలన్ రెడ్డి విజయ్ కుమార్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు సతీష్, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు శివ జిల్లా నాయకులు లోకేష్, ఆకుల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, హవేలీ ఘన్పూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,బిజెపి నాయకులు సుంకోజు రాజు, మధు,లక్ష్మణ్ గౌడ్,చిరంజీవి, వరప్రసాద్,శ్రీనివాస్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి

**ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



**మెదక్ (ప్రజాజ్యోతి), 10 సెప్టెంబర్ :** పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఉపయోగపడు తుందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శాసనసభ్యులు బుధవారం చిన్న శంకరంపేట మండలంలో రైతు వేదికలో కళ్యాలక్ష్మి షాది ముబారక్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు సంబంధించి మంది లబ్ధిదారులకు 33 కళ్యాణలక్ష్మి, 06 షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ 33 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 06 చెక్కులు ద్వారా 39 లక్షల రూపాయలు లబ్ది చేకూరిందని అన్నారు. మహిళలు ఈ డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవలన్నారు. ఈ పథకం కింద అర్హత కలిగిన లబ్దిదారులకు వారి వివాహం సమయంలో ఒకేసారి రూ1,00116 ఆర్థిక సహాయం లభిస్తుందని . వాహా సంబంధిత ఖర్చులను భరించటానికి మరియు ఆర్థిక భారం లేకుండా వివాహ వేడుకను నిర్వహించడంలో కుటుంబాలకు మద్దతు ఇవ్వడానికి ఈ సహాయం అందించబడుతుంది. అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, వివిధ ప్రజాప్రతినిధులు ప్రభుత్వాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

ఉదయం 5 గంటల నుండే యూరియా కోసం లైన్

**నంగునూరు సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు మండల పరిధిలోని పాలమాకులలో బుధవారం నాడు రైతులు యూరియా కోసం తెల్లవారుజామున 5 గంటల నుండి క్యూలైన్ కట్టి అధికారులు వచ్చేంతవరకు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా టోకెన్ ఇచ్చేంతవరకు రైతులు వేచి చూశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులను పట్టించుకున్న పాపను పోలేదని రైతులు తీవ్ర ఇబ్బందులు



పడుతుంటే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కూడా అందించడం లేదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు సరిపడా యూరియాను అందించాలన్నారు. యూరియా కోసం ఉదయం 5 గంటల నుండి వేచి చూడవలసి వస్తుందన్నారు

# జిల్లాలో కన్స్యూమర్ ఫోరంను బలోపేతం చేస్తాం

సిద్దిపేట , సెప్టెంబర్ 9, (ప్రజాజ్యోతి) : వినియోగదారుల హక్కులను కాపాడే దిశగా జిల్లాలో కన్స్యూమర్ ఫోరంను బలోపేతం చేస్తామని నూతన జిల్లా అధ్యక్షులు బాసంగారి వంశీధర్ అన్నారు. మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు అంబూ రాథోడ్, రాజేష్ ఖన్నా, వేణుగోపాల్ ఆదేశాల మేరకు రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్ పెంటం స్వామి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుజిల్లా అధ్యక్షులు గా బాసంగారి వంశీధర్, గౌరవ సలహాదారుగా చిలుక మహేష్,జిల్లా ఉపాధ్యక్షులుగా వరయోగుల వెంకటేశ్వర స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శిగా అంబడిపల్లి ఈశ్వర్,జిల్లా ట్రెజరర్ గా యెదురు మోహన్ రెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరీ గా కమాలాపురము



శ్రీకాంత్,డైరెక్టర్ లుగా ప్రశాంత్, మ్యాన సౌజన్య, ఆరేపల్లి భాస్కర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాలో కల్తీ వస్తువులపై వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ, వాటి నిర్మూలనకు కృషి చేస్తామని బాసంగారి వంశీధర్ అన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**కొమురవెల్లి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరు రవీందర్ మాట్లాడుతూ, "భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం బాంచన్ దొర అనే నోటితోనే బందుకులు పట్టి దొరలకు ఎదురు నిలిచిన ధైర్యవనిత చాకలి ఐలమ్మ. ఆమె పండించిన పంటను దోచుకోవాలని విస్నూర్ రాంచంద్రారెడ్డి దొర తన మనుషులను పంపగా, ఐలమ్మ కమ్యూనిస్టు పార్టీ అండతో ఎర్రజెండా ఎగరేసి అందరినీ ఏకం చేసింది. దొరలను తరిమికొట్టిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఈనాటి ఉద్యమాలకు మార్గదర్శి కావాలి"



అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లంపల్లి సాయిలు, ఆరుట్ల రవీందర్, తాడూరి నరేష్, చింతల ఇంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# నీటి శుద్ధికరణ పథకం ప్రారంభం

- బాలవికాస్ తో లాభాలు
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి

**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 10 ,(ప్రజా జ్యోతి)** బాల వికాస్ శుద్ధికరణ చేసినట్టు వంటి నీరు తాగితే ఆరోగ్యాలు బాగుంటాయని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి అన్నారు. బుధవారం రోజున దుబ్బాక మండలం ఆకారం గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటుచేసిన బాల వికాస్ శుద్ధికరణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నీటి శుద్దీకరణ చేసిన నీళ్లను త్రాగితే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. గ్రామాల్లో యువత మరింత అభివృద్ధి పథంలో నడవాలంటే అందరూ ఐక్యంగా ఉండాలన్నారు. అనంతరం



బాలవికాస్ శుద్ధికర కేంద్రం దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అనిల్ , మల్లయ్య , లైబ్రరీ రాజు , కీసర స్వామి తదితరులు పాల్గొన్నారు.రి

## కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు అందజేత

పేద కుటుంబాల్లో ఆనందం



**కొండపాక సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి.. సిద్దిపేట జిల్లా** కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు లభించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా తీసుకుంటున్న సంక్షేమ చర్యల్లో భాగంగా 26 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి, గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి నరసారెడ్డి చొరవతో ఈ పేద కుటుంబాల్లో వెలుగులు నిండాయి అన్నారు. కార్యక్రమంలో బచ్చలి అండలమ్మ, కొండపాక మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగపురి సుజాత, మాజీ సర్పంచ్ గోవింద్ యాదగిరి, మంజే చిన్న స్వామి, కంకణాల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమా



**చిన్నకోడూరు సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** అర్థరహితంగా సరైన ఆలోచన లేకుండా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నార అంటూ బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు గుజ్జరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రూప్ 1 నియామకాలలో ప్రభుత్వం అవకతవకలకు పాల్పడుతుందని హైకోర్టు ఇచ్చిన తీర్పు ఇందుకు నిదర్శనం అన్నారు. అధికారంలోకి వచ్చాక రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్ ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలలో అవకతవకలు జరగాయంటూ పరీక్ష ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పునివ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధతకు అద్దం పడుతుందన్నారు. అవినీతికి, అవకతవకలకు పాల్పడ్డ సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యానికి విద్యార్థులు, నిరుద్యోగులు బలవుతున్నారని ఆరోపించారు. పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వటం అంటే నిరుద్యోగులను విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయాలు చేయటం కాదన్నారు. ఇప్పటికైనా యువత, నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నిరుద్యోగ యువత కోరిక ప్రకారం రీ ఎగ్జామినేషన్ పెట్టి తీరాల్సిందేనంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి భానుచందర్, మండల ఉపాధ్యక్షుడు గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, శ్రవణ్ గౌడ్, రంజిత్, సాయి యువజన విభాగం నాయకులు మన్నె ఆనంద్, ఎలుక అనిల్ తదితరులు ఉన్నారు.

# హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

నంగునూరు సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి గ్రూప్ వన్ పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు పరీక్షా కేంద్రాల కేటాయింపులో హాల్ టికెట్ జారీలో పరీక్ష ఫలితాల్లో అనుమానాలు అక్రమాల ఆరోపణ నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని బి ఆర్ఎస్వీ నంగునూరు మండల కోఆర్డినేటర్ తప్పేట పరశురాములు బి ఆర్ఎస్వి నియోజకవర్గ కార్యదర్శి దాసరి రమేష్ అన్నారు బుధవారం నాడు వారు విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మన నీళ్ల నిధులు మన ఉద్యోగాలు కొల్లగొడితే తట్టుకోలేక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించి కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్రానికి సాగునీరు అందించారన్నారు కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన గ్రూప్ వన్ నోటిఫికేషన్ తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయని పరీక్ష ఫలితాలను రద్దు చేస్తూ స్వయంగా హైకోర్టు తీర్పు ఇవ్వడం ప్రభుత్వ అసమర్థ



పాలనకు నిదర్శనం అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మొత్తం పరీక్షలన్నీ రద్దుచేసి మళ్ళీ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు ఏలేటి అనిల్ రెడ్డి తాటికొండ రాజు ఇమ్రాన్ చౌదరి సంపత్ యాదవ్ బన్నీ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదు

- ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం
- విద్యార్థులకు అవగాహన కల్పించిన డాక్టర్ మహమ్మద్ సాదత్ అలీ

దుబ్బాక ప్రతినిధి , సెప్టెంబర్ 10,( ప్రజా జ్యోతి) ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని, క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంటే వాళ్ల కుటుంబం రోడ్డున పడి ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డాక్టర్ సాదత్ అలీ అన్నారు. బుధవారం రోజున దుబ్బాక మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మాపూర్ యందు విద్యార్థిని విద్యార్థులకు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పిపిటి ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ప్రతి 40 సెకండ్ కు ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటున్నరని, భారతదేశవ్యాప్తంగా సెకండ్ 43 సెకండ్లకు ఒక మరణం చొప్పున ఏటా 7 లక్షల 40 వేల వ్యక్తుల ఆత్మహత్య చేసుకున్నట్లు నమోదు అవుతున్నాయన్నారు. కుటుంబ కారణాలు, ప్రధాన కారణమైతే , ఆర్థిక సమస్యలు మరియు మత్తు పానీయాలు డ్రగ్స్ కూడా బానిస కావడం వల్ల చిన్న చిన్న కారణాలతో క్షణికావేశంలో నేడు విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అత్మ ఆత్మహత్య చేసుకునే వారి మానసిక స్థితిని గమనించి వారికి సరైన సూచన మరియు సలహాలు ఇవ్వగలిగితే ఆత్మహత్యను నివారించ వచ్చని తెలిపారు. ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదని ఏదైనా సమస్య జీవితంలో ఎదుర్కొన్నప్పుడు ధైర్యంతో పోరాడి గెలవాలని సూచించారు. కుటుంబంతో స్నేహితులతో సమాజంతో సంబంధాలు




ఏర్పడకుంటే వ్యక్తిలో నిరాశ నిస్పృహలు ఏర్పడి ఆత్మహత్య పురికొల్పే అవకాశం ఉంటుంది. కావున సామాజిక సంబంధాలు మెరుగుపరచుకుంటే ఆత్మహత్య ఆలోచన రాదని తెలిపారు. చిన్న చిన్న కారణాలతో కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలు అనేక ఆర్థిక సమస్యలతో రోడ్డు మీద పడుతున్నాయని ఇది విషాదకరమైన సందర్భం అని తెలిపారు. కావున మనమందరం ఆత్మహత్య సమస్యల్ని నివారించుటకు సమస్య పరిష్కారానికి నిపుణుల సలహాలు తీసుకొని ఒక మంచి జీవితాన్ని గడపాలని ఈ సందర్భంగా తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటయ్య , ఉపాధ్యాయ మిత్రులు గోపాల్ రెడ్డి, మల్లారెడ్డి , లింగం తదితరులు పాల్గొన్నారు.

# మిరుదొడ్డిలో యూరియా కోసం రైతుల ఆందోళన ఘర్షణ వాతావరణం

మిరుదొడ్డి, సెప్టెంబర్ 10, ( ప్రజా జ్యోతి ) : సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి రైతు వేదిక ఎదుట యూరియా కోసం రైతులు అర్ధరాత్రి నుంచే బారులు తీరారు. టోకెన్ల కోసం అర్ధరాత్రి నుంచే రైతులు క్యూలైన్లలో నిలబడ్డారు. ఉదయం టోకెన్ల పంపిణీ



రైతులు రైతు వేదికలోకి చొరబడి ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. కేవలం 1,120 యూరియా బస్తాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారులు వెల్లడించారు. రైతుల ఆగ్రహంతో ఘర్షణ వాతావరణం నెలకొనగా, ఎలాంటి అవాంఛనీయ

ప్రారంభమయ్యాక వరుసకట్టిన రైతుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అసహనానికి గురైన ఘటనలు జరగకుండా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు.


## శాలివాహన విగ్ర నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేత



నంగునూర్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి మండల కేంద్రమైన నంగునూరులో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో నిర్మించే శాలివాహన విగ్రనిర్మాణం కోసం బుధవారం నాడు పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు అనంతారం రఘుపతి గోవిందారం రవి రాధారం శ్రీనివాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కార్టూనిస్ట్ నెల్లుట్ల వెంకటరమణారావుకు కీర్తి పురస్కార్

సిద్దిపేట , సెప్టెంబర్ 9, (ప్రజాజ్యోతి) :సార్వత్రిక ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ రెండువేల ఇరవై నాలుగు సంవత్సరపు కీర్తి పురస్కారాలను మంగళవారం ప్రకటించారు. తెలుగు భాష, సాహిత్యం, కళలు, శాస్త్రాలు, జర్నలిజం, కార్టూన్ వంటి



విభాగాలలో కృషి చేసిన నలభై ఎనిమిది మంది ప్రతిభావంతులను విశ్వవిద్యాలయం ఎంపిక చేయగా, కార్టూన్ రంగంలో విశిష్ట కృషి చేసిన సిద్దిపేటకు చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ రమణ రావు కూడా ఎంపికయ్యారు.ఈ అవార్డులు అక్టోబర్ ఇరవై మూడు , ఇరవై నాలుగు తేదీలలో హైదరాబాదులో జరిగే విశ్వవిద్యాలయ వార్షిక ఉత్సవాలలో ఘనంగా ప్రధానం చేయబడతాయని తెలుగు విశ్వవిద్యాలయం అధికారులు తెలిపారు. వెంకటరమణారావు కు కీర్తి పురస్కార్ అవార్డు రావడం పట్ల పలువురు జర్నలిస్ట్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటాం

మాజీ ఎంపీపీ మాణిక్య రెడ్డి

చిన్నకోడూరు సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి): ఇటీవల పలు కారణాలతో



మృతి చెందిన మృతుల కుటుంబాలను భారస నాయకులు పరామర్శించి ఓదార్చారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామంటూ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన ఆర్థిక సహాయాన్ని బాధితులకు మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్యలు అందజేశారు. మండలంలోని అల్లిపూర్, ఎల్లాయిపల్లి, మైలారం, కాసారంపల్లి, గ్రామాలలో ఏడుగురు మృతి చెందగా వారి కుటుంబీకులను కలిసి ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాల్వ ఎల్లయ్య,పార్టీ నాయకులు కామ శ్రీనివాస్, రామంచ రమేష్, రాంరెడ్డి తదితరులున్నారు.

# యూరియా కొరత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే

-రైతులకు యూరియా అందించేందుకు కృషి
-సేవా పక్ష పేరుతో మోడీ జన్మదిన వేడుకలు
-పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు

**సిద్దిపేట,సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి):-** రైతులకు కావాల్సినంత యూరియాను అంచనా వేయటంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు అన్నారు. జిల్లా పార్టీ కార్యక్రమంలో బుధవారం నాడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం మూలంగానే సమస్య తలెత్తిందని, యూరియా కొరత ఉందన్న ఉద్దేశ్యంతో కొంతమంది అవసరాలకు మించి యూరియా తీసుకెళ్లడం కూడా పరిస్థితికి కారణమని, అయినప్పటికీ ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ లతో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులతో నివేదికలు తీసుకుని కావాల్సిన యూరియాను రాష్ట్రానికి రప్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.యూరియా ఇక దొరకదనే ప్రచారం అవాస్తవం అన్నారు. ప్రపంచ దేశాలకు దేశాన్ని విశ్వగురువు గా మార్చుతున్న దేశ ప్రధాని నరేంద్రమోడీ జన్మదినోత్సవం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు సేవా పక్ష పేరుతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా స్వచ్ఛ భారత్, అన్న దానం, బీజేపీ కార్యకర్తలు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు పై ఒక మొక్కను నాటాలనే కార్యాచరణ తీసుకున్నట్లు తెలిపారు. కార్యకర్తలు అందరూ 15 రోజులపాటు సేవా కార్యక్రమాలతో మోడీ పై ఉన్న అభిమానాన్ని చాటుకోవాలన్నారు. మోడీ పాలనలో దేశం లోని 25 కోట్ల మంది పేద ప్రజలు పేదరకం నుండి బయట పడ్డారు అని ప్రపంచం బ్యాంకు చెప్పిందని. జిడిపిలో 11వ స్థానం నుండి మూడవ స్థానానికి దేశం వెళ్ళిందన్నారు. ట్రంపు లాంటి వారు ఎందరో జిమ్మిక్కులు చేసి ఆర్థిక వ్యవస్థ ను దెబ్బతీయాలని చూసినా మన దేశం బలంగా నిలబడి ఉంది అంటే అది కేవలం మోదీ వల్లేనన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ గా మారాలన్నది మోదీ



తలంపు అన్నారు. విచ్చల విడి తనంలో ప్రకృతి రక్షణను విస్మరించడం మూలంగానే ప్రకృతి ప్రకోపిస్తోందని, దీనికి ఇటీవల వయనాడ్, ఉత్తరాఖండ్ లో వచ్చిన వరదలు నిదర్శమన్నారు. మొక్కలను విరివిగా పెంచటంతో పాటు ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉందన్నారు. నాళాలను కబ్జా చేయటం, చెరువులకు అడ్డంగా నిర్మాణాల ములంగా వర్షపు నీరు నేరుగా ఇండ్లలోకే చేరుతుందన్నారు. అక్రమ వెంచర్లలో ఇల్లు కట్టుకోవద్దని, ప్రభుత్వం నిబంధనల ప్రకారమే ప్లాట్లు ఇండ్లను కొనుగోలు చేయాలన్నారు.ఇటీవల జి. ఎస్.టి పై తీసుకున్న నిర్ణయం వలనపేద మధ్య తరగతిలకు లాభం చేకూరనుందని, నిత్యావసర సరుకులు, అవసరం కోసం మధ్యతరగతి ప్రజలు తీసుకునే కార్ల పై సవరించిన జీ ఎస్ టీ నిర్ణయం సెప్టెంబర్ 22 వ తేదీ నుండి అమల్లోకి రానుందని తద్వారా ఒక్కో కుటుంబం పై 12 వేల భారం తగ్గనుందన్నారు. జి.ఎస్.టి పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 12న గజ్వేల్, 13న సిద్దిపేటలో జీఎస్టీ తగ్గింపుపై వర్తక, వాణిజ్య వ్యాపారస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, గాడిపల్లి భాస్కర్, చింత సంతోష్ కుమార్, గుండ్ల జనార్దన్, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి నిర్వహించే కామారెడ్డి విజయోత్సవ సభని ప్రతి ముదిరాజ్ అడ్డుకోవాలి

ప్రతి ముదిరాజ్ బాధ్యతగా ఈ ఆందోళనకు తరలిరావాలి
జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్

**మిరుదొడ్డి, సెప్టెంబర్10, ( ప్రజా జ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాలకు ఇచ్చిన హామీ బీసీ"ఏ"లోకి మార్చే అంశాన్ని మరిచిపోయి ముదిరాజులను మోసం చేస్తున్నారని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర యువత అధ్యక్షులు పడిగె ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడికల వెంకటేశం లతో కలిసి బుధవారం అక్బర్పేట భూ పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ తరాలు మారుతున్న గాని ముదిరాజుల బతుకులు మారడం లేదని, ముదిరాజులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకొని గద్దెనెక్కి ముదిరాజుల అంశాన్ని తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. అందులో భాగమే రేవంత్ రెడ్డి పన్నాగమని ఎన్నికల సమయంలో ముదిరాజుల డిమాండ్ బీసీ డీ నుండి బిసి ఏలోకి మార్చడానికి జీవో 15/2019 అమలు ప్రస్తావన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి 20 నెలలు గడుస్తున్నా ముదిరాజ్ అంశాన్ని పక్కన పెట్టి ముదిరాజుల వాటా తేల్చకుండా బీసీ గళంతో మరోమారు మోసం చేయాలని చూస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల దగ్గర పడుతుండడంతో బీసీ విజయోత్సవ సభ కామారెడ్డిలో ఏర్పాటు చేసుకొని ఓట్లు దండుకోవాలని చూస్తున్నాడని, కానీ ఈ లోపు ముదిరాజుల వాటా కోటా తేల్చకుంటే కామారెడ్డిలో ఏర్పాటుచేసిన రేవంత్ రెడ్డి విజయోత్సవ సభను అడ్డుకుంటామని



హెచ్చరించారు. రాష్ట్రంలోని ముదిరాజులు కూడా ఆలోచన చేయాలని ఈ సమయం దాటితే మనకు హక్కులు సాధ్యపడవని ఈ సభను అడ్డుకుంటే మన హక్కులు సాధించుకోవచ్చు అని, తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుండి ఈ నెల 15 తారీకు నాడు ముదిరాజులు భారీగా తరలివచ్చి విజయోత్సవని రేవంత్ రెడ్డిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు . ముదిరాజ్ అంశం తక్షణమే రేవంత్ రెడ్డి తెల్చాలని లేకుంటే ఎట్టి పరిస్థితులలో కామారెడ్డి సభను అడ్డుకుంటామని హెచ్చరించారు. కామారెడ్డి జిల్లా ముదిరాజులు కూడా సభను అడ్డుకోవడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల సుధాకర్, సుతారి రాజు, నియోజకవర్గం ముదిరాజ్ హక్కుల సాధన సమితి నాయకులు తుమ్మల బాల్ రాజ్, బైరయ్య, రమేష్, భూపతి, రమేష్, భూంపల్లి మాజీ ఉల్లెంగల నరేష్, కూడవెల్లి ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతులు సంయమనం పాటించాలి

.... డిఏఓ స్వరూపారాణి



మిరుదొడ్డి, సెప్టెంబర్ 10, ( ప్రజా జ్యోతి ) : రైతులకు సరిపడా యూరియా అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని డిఏఓ స్వరూపారాణి అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తున్నప్పటికీ, కొంతమంది కావాలని ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయాలని చూడడం సరైనది కాదన్నారు. అన్నదాతలు సంయమనం పాటిస్తే, సరిపడా యూరియా ప్రభుత్వం అందజేయడానికి సిద్ధంగా ఉందని వెల్లడించారు. మిరుదొడ్డి రైతు వేదికలో కొంతమంది రైతులు కావాలనే ఫర్నిచర్ ధ్వంసం చేయడం బాధాకరమన్నారు. కొంతమంది రైతులు చేసే పనులతో ఇతరులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం ఎంతో కృషి చేసి రైతులకు అందుబాటులోకి రైతు వేదికలతో పాటు ఫర్నిచర్ తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. రైతులకు ఎప్పటికప్పుడు ప్రభుత్వము నుండి వచ్చే సమాచారాన్ని అందించేందుకు ఉపయోగపడే రైతు వేదికలపై కొంతమంది దాడికి పాల్పడం హేయమైన చర్య అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా యూరియా సరఫరా చేయడానికి వ్యవసాయ అధికారులు సిద్ధంగా ఉన్నారని, తొందరపాటు నిర్ణయాలతో రైతులు ఇబ్బందులు పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో %ాణాూ% మల్లయ్య ,వ్యవసాయ అధికారి మల్లేష్, తోపాటు మండల ఏఈవోలు ఉన్నారు.

## కోరిన కోర్కెలు తీర్చే తల్లి రేణుక ఎల్లమ్మ

- ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సిద్దేశ్వర మహారాజ్
- సిద్దేశ్వర మహారాజుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం




**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 10,( ప్రజా జ్యోతి)** భక్తుల కోరిన కోర్కెలు తీర్చే బంగారు తల్లి రేణుక ఎల్లమ్మ తల్లి అని శ్రీ రాజయోగి సిద్దేశ్వర మహారాజ్ అన్నారు. బుధవారం రోజున దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భక్తులకు రేణుక ఎల్లమ్మ తల్లి కోరిన కోరికలు ఇచ్చే తల్లిగా దర్శనమిస్తున్నారన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఎంతో ఆకర్షణంగా, అద్భుతంగా ఉందన్నారు. అనంతరం ఆలయం చుట్టూ తిరుగుతూ దేవాలయ కమిటీకి సూచనలు సలహాలు అందించారు. సిద్దేశ్వర మహారాజును ఆలయ కమిటీ చైర్మన్ సన్మానించి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ క్యాషియర్ కొండ్ర యాదగిరి, బోయ వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాములు, జై కిసాన్ సీడ్స్ కంపెనీ ఓనర్ అధికం చక్రపాణి గౌడ్, గ్రామస్తులు దండు రాజు , ముత్యాల దేవ , బిర్లా పరుశరాములు , చేపూరి సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వంటేరు ప్రతాప్ రెడ్డి ని పరామర్శించిన తెలంగాణ క్రైస్తవ కళాకారుల వేదిక రాష్ట్ర నాయకులు...

యుటిసిఫ్ గజ్వేల్ డివిజన్ నాయకులు

**గజ్వేల్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్,తెలంగాణ రాష్ట్ర ఎఫ్ డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తల్లి వజ్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే.బుధవారం జగదేవ్ పూర్ మండల పరిధిలోని దౌలాపూర్ లోని వంటేరు ప్రతాప్ రెడ్డి స్వగృహంలో తెలంగాణ క్రైస్తవ కళాకారుల వేదిక రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ ఫెలోషిప్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు తాళ్ల యాకోబు,తెలంగాణ క్రైస్తవ కళాకారుల వేదిక రాష్ట్ర రూరల్ సెక్రెటరీ,యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ ఫెలోషిప్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ చిలసాగరం కిస్టఫర్,తెలంగాణ క్రైస్తవ కళాకారుల వేదిక రాష్ట్ర సభ్యులు ,యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ ఫెలోషిప్ డివిజన్ ట్రెజరర్ జెయంత్,యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ ఫెలోషిప్ డివిజన్



జాయింట్ సెక్రెటరీ జేమ్స్ నాయకులు మహిపాల్ క్రీస్తు దాస్ వజ్రమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి ప్రార్థించిన అనంతరం ప్రతాప్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు వారితో పాటు తదితరులున్నారు.

# ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం





..... తొగుట ఎమ్మార్ో కే.శ్రీకాంత్

లిలిలిబదిలీపై వెళ్ళిన ఉద్యోగులను సన్మానించి ఎమ్మార్వో

**తొగుట సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని తొగుట ఎమ్మార్ో కే.శ్రీకాంత్ పేర్కొన్నారు. తొగుట మండల కార్యాలయంలో పని చేస్తున్న ఐదుగురు సిబ్బంది బుదవారం బదిలీపై వెళ్తుండడంతో వారికి ఎమ్మార్ో కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ బదిలీలపై వెళ్తున్న ఉద్యోగులు వృత్తి రీత్యా మంచి పేరు తెచ్చుకున్నారని, ఏ ప్రభుత్వ విభాగంలోనైనా బదిలీలు తప్పనిసరి అని, ఉద్యోగ బాధ్యతగా ఎక్కడైనా మంచిగా పని చేసి వారి కార్యాలయానికి మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. తొగుట మండలానికి బదిలీపై వచ్చిన ఉద్యోగులకు ఎమ్మార్వో శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం నుండి బదిలీపై వెళ్ళిన వారిలో రికార్డు అసిస్టెంటెంట్స్ బాబు. హరి జూనియర్ అసిస్టెంట్లు బాపురెడ్డి, మణెమ్మ, రాణి లు కలిపి మొత్తం అయిదుగురు గ్రామ పాలన అధికారులుగా పోస్టింగ్ లు పొంది బదిలీ పై వెళ్ళారు. వారికి వీడ్కోలు అభినందన సభ నిర్వహించి మెమంటోలు అందించి శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ బి. శ్రావణి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎస్. అశోక్ రాజు, సీనియర్ అసిస్టెంట్ శివప్రసాద్, నూతనగా నియమితులైన గ్రామ పాలన అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామ పంచాయతీకి యూపీ బృందం

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 10, (ప్రజాజ్యోతి)** సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇరుకోడు గ్రామ పంచాయతీ 2021 22 సంవత్సరంలో చేపట్టిన ఉమెన్ ఫ్రెండ్లీ థీమ్ కింద నిర్వహించిన కార్యక్రమాలకు గాను ఉత్తమ ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామ పంచాయతీగా ఎంపికైంది. ఈ విజయవంతమైన కార్యక్రమాలపై అవగాహన కోసం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముప్పై మంది ప్రజాప్రతినిధులు, అధికారులు సి.ఆర్.డి. సీఈవో అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎక్స్పోజర్ విజిట్ భాగంగా సోమవారం ఇరుకోడు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో మహిళా సాధికారతకు సంబంధించిన అంశాలపై వారు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎస్ఎస్జీ గ్రూపుల సభ్యులతో ఇంటరాక్షన్ నిర్వహించారు. అనంతరం ఇరుకోడు స్వయం ఉపాధి పచ్చళ్ల యూనిట్, మహిళా సాధికారక కార్యక్రమాలు, ఆరోగ్య సదుపాయాలు, ప్రసూతి సేవలు, అలాగే పాఠశాలలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణా కేంద్రంను పరిశీలించారు. విద్యార్థుల యూనిఫారమ్ తయారీ, మహిళా వివక్ష రహిత వాతావరణం వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ పర్యటన పట్ల బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. మురళీధర శర్మ,



డీఎల్పీఓ మల్లికార్జున్ రెడ్డి, ఎంపీఓ విష్ణువర్ధన్, ఏపీవో కిషన్, ఏపీఎం ధర్మసాగర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జీవన్ రెడ్డి, మహమ్మద్ గౌస్, బోయిని యాదగిరి, రాజ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ మధుసూదన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, మహిళా ఎస్ఎస్జీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాట స్ఫూర్తి చాటిన వీర వనిత సాకలి ఐలమ్మ

- మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఐలమ్మ పోరాటం స్ఫూర్తి
- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ సెక్రటరీ గౌరి గారి పరశురాములు



**రాయపోల్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** రాయపోల్ మండల కేంద్రంలోని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో ఘనంగా వీరనారి భూమికోసం భుక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఎస్సై మానస వర్ధంతి సందర్భంగా హాజరై విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ సెక్రటరీ గౌరీ గారి పరశు రాములు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మొదటి మహిళ ఉద్యమకారులు మహిళ లోకానికి పోరాట స్ఫూర్తి చాటి చెప్పిన మహిళ ఉద్యమకారురాలు చాకలి ఐలమ్మ అని దొర భూస్వాములకు ఎదురు నిలబడి భూమికోసం,భుక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ.ఆంధ్ర మహాసభలో సభ్యులుగా ఉండి దొరలు చేసే అఘాయిత్యాలు, ఆగడాలను,దోపిడిని ఎదిరించి తాను కౌలుకు తీసుకున్న భూమిని పంటను కాపాడుకున్న వీరనారి చాకలి ఐలమ్మ. ఆమెను ఎదిరించే ధైర్యం లేక దొరలు నక్సలైట్ పేరుతో అక్రమ కేసులు బనాయించి వారి కుటుంబాన్ని చిత్రహింసలు చేసినప్పటికీ కూడా మడమ తిప్పకుండా దొరల గుండాలతో పోరాడి తరిమికొట్టిన ధైర్యశాలి ఆమె చేసిన పోరాట స్ఫూర్తితోటి అక్రమంగా కబ్జా చేసిన పేదల భూములు దొరల వద్ద నుండి కొన్ని ఎకరాల భూమిని దళిత బహుజనులకు భూ పంపిణీ చేశారు.చాకలి ఐలమ్మ ఆధునిక సమాజానికి నాందిగా నిలిచారు.రజక కులంలో పుట్టిన ఐలమ్మ నేటి సమాజానికి ఎంతో ఆదర్శవంతం అని ఆయన పేర్కొన్నారు, ఆమెను ఆదర్శంగా తీసుకొని దళిత బహుజన హక్కుల కోసం పోరాటం చేయాల్సిన అవసరం మరింత ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా యువజన అధ్యక్షులు కరుణాకర్ మహిళా నాయకురాలు మైసి గారి బుధవ్వ చింతకింది కృష్ణ చింతకింది మంజూరు స్వామి చెప్యల స్వామి చక్రి పీర్లపల్లి రవి చింతకింది స్వామి మైసి గారి బిక్షపతి చింతకింది హరి చింతకింది స్వామి తదితరులు పాల్గొన్నారు

## వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృ మూర్తి వజ్రమ్మ చిత్రపటానికి నివాళులు



**గజ్వేల్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి ఇటీవలే మృతి చెందిన విషయం తెలుసుకొని జగదేవపూర్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలో వంటేరు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు,మాజీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ వారితో పాటు తదితరులు ఉన్నారు.

## చుండూరు అమరవీరుడు కొమ్మెర్ల అనిల్ కుమార్
## పల్లెవీరుడు అవార్డు అందుకున్న దాసరి ఏగొండ స్వామి,బ్యాగరి వేణు

**గజ్వేల్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** చుండూరు ఊచకోతకు నిరసనగా దేశ వ్యాప్త ఉద్యమాన్ని నిర్మించి పోలీస్ తూటాలకు బలైన కొమ్మెర్ల అనిల్ కుమార్.గుంటూర్ సిపియం కార్యాలయంలో బుధవారం జరిగిన 34 వ సంస్మరణ సభ సందర్భంగా మాజీ ఉమ్మడి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్,తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్,పి శంకర్ చేతుల మీదుగా కొమ్మెర్ల అనిల్ కుమార్ ఉద్యమ స్ఫూర్తిగా దళిత పల్లె వీరుల అవార్డును డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు లు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1991 సంవత్సరం ఆగష్టు 6 న చుండూర్ లోని దళితులపై జరిగిన దాడికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమం నిర్మించడంలో కీలక పాత్ర వహించిన కొమ్మెర్ల అనిల్ కుమార్ ను పోలీసులు పగబట్టి పొట్టనపెట్టుకున్నారన్నారు. అయన ఉద్యమ పట్టుదలకు గుర్తుగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్



10 కొమ్మెర్ల అనిల్ కుమార్ పల్లె వీరులను గుర్తించి అయన లాగా ఉద్యమ స్ఫూర్తితో మరింత సామాజానికి ఉపయోగపడే విధంగా సేవాలందించాలని దళిత బహుజన ఫ్రంట్ పెల్లెవీరుల అవార్డులు ఇచ్చి కార్యకర్తలను గౌరవిస్తున్నరన్నారు. ఈ సంవత్సరం లో పల్లె వీరుల అవార్డు అందుకోవడం పట్ల దాసరి ఏగొండ స్వామి,బ్యాగరి వేణులు మా బాధ్యత మరింత పెరిగిందన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కు బాటలు వేసిది ఉపాధ్యాయుడు

**..... తొగుట సెప్టెంబర్ 10బీ(ప్రజాజ్యోతి):**ఒభావి భారత విద్యార్థుల భవిష్యత్తు కు బాటలు వేసేది ఉపాధ్యాయుడని తొగుట మండల విద్యాధికారి నర్సయ్య కొనియాడారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల వనరుల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ఉపాధ్యాయులను సన్మానించారు. నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు బాటలు వేసేది ఉపాధ్యాయులేనన్నారు. ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని సూచించారు. ఈ సన్మానంలో వివిధ కేటగిరీకి చెందిన 23 మంది ఉపాధ్యాయుల సన్మానించడం జరిగిదన్నారు. వారితోపాటు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందిన నలుగురు ఉపాధ్యాయులకు ఎంఈఓ




సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అంజిరెడ్డి, ఉపేందర్, నయీమా కౌసర్, తో పాటు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి తో పాటు మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు రామచంద్రారెడ్డి, సురేందర్ రెడ్డి, రాములు, బాలరాజు, శ్రీనివాస్, మల్లేశం పాల్గొన్నారు.

# గుణాత్మక విద్యను అందించాలి

- ఏక్ పేడ్ మా కే నామ్ నిర్వహణ అభినందనీయం
- జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి




**దుబ్బాక, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి):** విద్యార్థులకు విద్య పట్ల ఆసక్తి, సమాజం పట్ల గౌరవం కలిగేలా విద్యార్థులకు చక్కటి గుణాత్మకమైన విద్యను అందించాలని సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు నిత్యం పౌష్టికాహారం అందించాలని, నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేలా ముందుకు సాగాలన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాలలో ఆన్ లైన్ సర్వే శిక్షణలో పాల్గొని, ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాలతో పాటు పరిసరాలలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటయ్య స్వయంగా రూ. 60 వేలతో విద్యార్థుల కోసం కొనుగోలు చేసిన స్పోర్ట్స్ డ్రెస్ లను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి నరసమ్మ, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీకాంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి కాదు, ఇష్టపడి చదివి ఎదగాలి



**సిద్దిపేట, సెప్టెంబర్ 10, (ప్రజాజ్యోతి)** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సిద్దిపేట ఇరవై వార్డు కౌన్సిలర్ రియాజ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఇరవై ఒకటవ వార్డులో గల ఆరు నెంబర్ ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్ లను ఆయన అందజేశారు. అదేవిధంగా దాత సహకారంతో బాలికలకు స్కార్ఫ్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ, ఉర్దూ మీడియం పాఠశాలలో కిచెన్, టాయిలెట్ల నిర్మాణానికి నిధుల మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రుల పేరు, పాఠశాల ప్రతిష్ట నిలబెట్టాలని సూచించారు. విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన ఎలాంటి సహకారం అందించడానికి సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, జుబేర్ హుస్సేన్, అఖిల్, ముస్తాక్, బాబా, యూసఫ్, వెంగళ సుధీర్, ఎన్ ఎస్ యుఐ సిద్దిపేట జిల్లా సోషల్ మీడియా చైర్పర్సన్ మామిడాల ప్రవంతి, అశోక్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎన్వీ సుభాష్

ఎనియామకం పట్ల గుగ్గిళ్ల గ్రామ ప్రజల హర్షం



**బెజ్జంకి సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ముఖ్య అధికార ప్రతినిధిగా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ గ్రామ ముద్దుబిడ్డ ఎన్వీ సుభాష్ నియామకం కావడం పట్ల గ్రామస్థులు, బెజ్జంకి మండల ప్రజలు, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన సేవలు భారతీయ జనతా పార్టీకి రాష్ట్ర స్థాయిలో అధికారికంగా కొనసాగుతాయని, భవిష్యత్ లో వారు అనేక ఉన్నత పదవులు చేపట్టి, గొప్ప ఖ్యాతి గడించాలని, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుకొంటున్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదవాలి



**సిద్దిపేట, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :-** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని సిద్దిపేట 20 వ వార్డు కౌన్సిలర్ రియాజ్ అన్నారు. పట్టణం లోని 21 వార్డులో గల 6 నెంబర్ ఉర్దూ మీడియం పాఠశాలలో కౌన్సిలర్ రియాజ్ విద్యార్థులకు బుక్స్, పెన్నులు, ఎగ్జామ్స్ ప్యాడ్స్ లను అందజేశారు. మరో దాత సహకారం తో బాలికలకు స్కార్ఫ్ లని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ మీడియం పాఠశాలలో కిచెన్, టాయిలెట్ ల నిర్మాణానికి నిధుల మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు బాగా చదివి తల్లి దండ్రుల పేరు, పాఠశాల పేరు నిలబెట్టాలని అన్నారు. ఎలాంటి సహకారం అయినా అందించేందుకు సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, జుబేర్ హుస్సేన్, అఖిల్,ముస్తాక్, బాబా,యూసఫ్ , వెంగళ సుధీర్,ఎన్ ఎస్ యూ ఐ సిద్దిపేట జిల్లా సోషల్ మీడియా చైర్పర్సన్ మామిడాల ప్రవంతి, అశోక్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్ఐ బోయిని సౌజన్య**

**బెజ్జంకి సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** దొంగతనాలు, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ బోయిని సౌజన్య తెలిపారు. మండలంలోని కల్లేపెల్లి గ్రామంలో బుధవారం బెజ్జంకి పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బోయిని సౌజన్య మాట్లాడుతూ, వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మోసపూరిత లింకులను ఓపెన్ చేయవద్దని, దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల దినచర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కుటుంబ కలహాలతో క్షణికావేశాలకు లోనై ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని, మైనర్ పిల్లలు వాహనాలను నడుపరాదని, తల్లిదండ్రులు మైనర్లకు




వాహనాలు ఇవ్వవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్ రావు, పోలీసు సిబ్బంది, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వంటేరు ప్రతాప్ రెడ్డి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్ సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ ఇంచార్జ్, మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి మృతిచెందిన విషయం తెలుసుకుని జగదేవపూర్ మండల దౌలాపూర్ గ్రామంలోని ప్రతాప్ రెడ్డి వారి నివాసంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి వజ్రమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం ప్రతాప్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు.వారితోపాటు గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ లు బత్తిని మల్లేశం కొంపల్లి కరుణాకర్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపిటిసిలు మహేందర్ రెడ్డి మహేష్ నాయకులు దయాకర్ రెడ్డి అమర రాము చిలుకూరి




మహేందర్ రెడ్డి అజీజ్ అజ్గర్ సురేష్ సుధాకర్ రెడ్డి ఉప్పల్ రెడ్డి వెంకట్ రెడ్డి సిద్ధులు నరసింహులు దాసరి మహేందర్ మిట్టపల్లి వెంకటేశం చిరంజీవి తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ పిలుపు**




**హుస్నాబాద్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం అని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని బాలుర కళాశాలలో మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాప కింద నీరులా ప్రవహిస్తున్న డ్రగ్స్ దందా కోట్ల రూపాయల మాఫియాగా ఎదుగుతుంటే డ్రగ్స్ నిర్మూలన కోసమే ఏర్పడిన ఈగల్, నార్కోటిక్, ఎన్ఫోర్స్మెంట్ వింగ్,ఎలైట్ యాక్షన్ గ్రూప్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ వంటి సంస్థలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. ఇటీవల చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో కోట్లు విలువ చేసే డ్రగ్స్, సంబంధిత కెమికల్స్ పట్టుబడటం సిగ్గుచేటన్నారు. డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాలను నిర్మూలించాలని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పరిశ్రమలలో ప్రభుత్వం తక్షణమే విస్తృత తనిఖీలు చేపట్టాలన్నారు. డ్రగ్స్ తయారు చేస్తున్న, సరఫరా చేస్తున్న దుర్మార్గులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ 28న భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా స్టాప్ డ్రగ్స్ -స్టార్ట్ ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ ను అరికట్టడంలో చొరవ చూపిస్తున్నా ఆయా శాఖల అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అటువంటి అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ నాయకులు బండి అభిలాష్ సాయి, మచ్చేంద్ర, చరణ్, రఘు, శ్రీను, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భూమికోసం భుక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ



**గజ్వేల్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** భూమికోసం భుక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ మోహన్ గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ జగదేవ్ పూర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి తో కలిసి డిసిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భూమికోసం భుక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతంగం కోసం పోరాడిన తీరును స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దొరలు చేసే అగైత్యాలను ఆగడాలను దోపిడిని ఎదిరించి తాను కౌలుకు తీసుకున్న భూమిని పంటను కాపాడుకున్న చాకలి ఐలమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్ కాంగ్రెస్ నాయకులు దయాకర్ రెడ్డి అమర రాము మల్లేశం మహేందర్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, భాస్కర్ రెడ్డి ఎండీ అజీజ్ వెంకటేష్ బైండ్ల చిరంజీవి సిద్దిరాల సురేష్ ఎర్ర సత్యం ఆంజనేయులు, మిట్టపల్లి వెంకటేష్, రాచకొండ మహేష్ గజ్వేల్,జగదేవపూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగ సంఘం సర్వసభ్య సమావేశం

**హుస్నాబాద్ విశ్రాంతి ఉద్యోగుల శాఖ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

**ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు అమ్మిన చంద్రారెడ్డి**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల సంఘ భవనంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగ సంఘం హుస్నాబాద్ శాఖ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు అమ్మిన చంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంప్లాయ్ హెల్త్ స్కీం పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. పెండింగ్ ఉన్న డిఏ లను విడుదల చేయాలని, పిఆర్సి నివేదిక తెప్పించుకొని అమలుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఇతర అంశాలను త్వరలోనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లించాలని కోరారు. అనంతరం 2025 -28 సంవత్సరానికి హుస్నాబాద్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల శాఖకు నూతన కమిటీని ఎన్నికల అధికారి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాజగోపాల్ రావు, జనరల్ సెక్రటరీగా లక్ష్మారెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా చంద్రమౌళి, అసోసియేట్ అధ్యక్షులుగా కిషన్ నాయక్, ఉపాధ్యక్షులుగా వెంకటయ్య, శశికళ, సంయుక్త కార్యదర్శిగా సంధ్యావళి, ఆర్గనైజేషన్ కార్యదర్శిగా సుదర్శన స్వామి, ప్రచార కార్యదర్శిగా వెంకట్రాజం, జిల్లా కౌన్సిలర్ గా కోటి చింతల రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఐలమ్మ పోరాటం అజరామరం

**హుస్నాబాద్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన చిట్యాల (చాకలి) అయిలమ్మ త్యాగం అజరామరమని పలువురు వక్తలు కొనియాడారు. స్వాతంత్రానికి పూర్వం పాలకుర్తి పెత్తందార్లకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి (చిట్యాల) ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జనజాగృతి కళాసమితి, మదేలేశ్వర యూత్ ఆధ్వర్యంలో క ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ అణగారిన వర్గాలలో ఆత్మస్థైర్యాన్ని నింపిన వీరనారి చాకలి ఐలమ్మ అని పోరాటం చేశారని గుర్తు చేశారు. రైతు కూలీలను, శ్రమ జీవులను ఏకం చేసి తిరుగుబాటు మార్గాన్ని చూపిందని అన్నారు. పేదలకు భూములు పంచాలని ఆనాడే ప్రశ్నించిందని తెలిపారు. ఆమె త్యాగనిరతిని నేటి తరానికి తెలియజేయాలని, విద్యార్థులకు పాఠ్యాంశంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన



జాగృతి కళాసమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్ గౌడ్, నాయకులు పెరుమాండ్ల నర్సాగౌడ్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, పొన్నాల వినోద్ కుమార్, కోదూరి శ్రీదేవి, నాంపల్లి సమ్మన్న, మదేలేశ్వర యూత్ నాయకులు పున్న శంకర్, రమేష్ కపిల్, డిష్ రమేష్, చందు, లింగమూర్తి, రంజిత్, సంగ అంజి,సంగ కుమార్, వెంకటేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

- ఎంపీడీవో జమ్లా నాయక్
- మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి

**రాయపోల్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి.**రాయపోల్ మండల వనరుల కేంద్రంలో మండల ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో జేమ్లా నాయక్ హాజరయ్యారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకొని, వారిని శాలువాలతో సన్మానించి మెమెంటోస్ అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. వివిధ పాఠశాల విధులు నిర్వహిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులుగా రాజగోపాల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రామారం, విజయ ఎల్ ఆఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు రాంసాగర్, ప్రవీణ్ కుమార్ అనాజీపూర్, వరప్రసాద్ వడేపల్లి, రాజ్ కుమార్ రాంసాగర్, శ్రీనివాస్ రాయపోల్, సుధాకర్ వడేపల్లి, రాజమహేందర్ రెడ్డి రామారం, సుధాకర్ రెడ్డి వడ్డేపల్లి, దివాకర్ బేగంపేట్, సావిత్రి రాయపోల్, గోవర్ధన్ రెడ్డి రాయపోల్, అనిత కేజీబీవీ రాయపోల్, రాజు మంతూర్, శిరీష దొడ్లపల్లి, లక్ష్మి నారాయణ దొడ్లపల్లి, రవి ముంగీస్ పల్లి, జీనాథ్ వడేపల్లి, తిరుపతి రాయపోల్, కరుణాకర్ ఎల్కల్, అండాలు ఎల్కల్, శ్రీధర్ టెంకంపేట్, అరుణ ఆరెపల్లి, పల్లవి రాయపోల్, నరేష్ వడ్డేపల్లి,



మండల ఎం ఆర్ సి కంప్యూటర్ ఆపరేటర్ రఘు రాములు సీఆర్పీలు స్వామి బేగంపేట్ కాంప్లెక్స్, ఎల్ల గౌడ్ రాయపోల్, యాదగిరి బేగంపేట్, కంప్యూటర్ ఆపరేటర్ గా రమేష్ బేగంపేట్ లను ఎన్నికయ్యారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా సన్మానించి, వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట ప్రధానోపాధ్యాయులు ప్రమీల, వడ్డేపల్లి ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, రాయపోల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అనాజ్పూర్ ప్రధాన ఉపాధ్యాయులు నిర్మల కుమారి, కేజీబీవీ ప్రధానోపాధ్యాయులు సుగంధ లత, వివిధ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పై సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

- రాత్రి రాకపోకలు సురక్షితంగా సాగేందుకు చర్యలు
- వాహనదారుల భద్రతే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**కోహెడ, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం సముద్రాల,బస్వాపూర్ గ్రామం పరిధిలో జాతీయ రహదారి పై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రాత్రి సమయంలో వాహనదారుల రాకపోకలు మరింత సురక్షితంగా సాగేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ మార్గం గుండా ప్రతి రోజు వందలాది వాహనాలు ప్రయాణిస్తున్నందున సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు ద్వారా ప్రమాదాలు తగ్గి ప్రజలకు భద్రత కలుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, వివిధ విభాగాల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగిస్తాం

సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్



**బెజ్జంకి సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకమని, ఆమె స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం రోజు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆమె విగ్రహానికి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ, నైజాం కాలంలో దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా చిట్యాల ఐలమ్మ పోరాటం చేశారని, ఆమె పండించిన పంటను భూస్వాములు కోయకుండా కుట్రలు చేస్తే కమ్యూనిస్టుల అండతో ఆమె పంట కోశారని తెలిపారు. చాకలి ఐలమ్మ పోరాటాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని, ఆమె చూపిన తెగువ, సాహసంను స్ఫూర్తిగా తీసుకొని, ప్రజా ఉద్యమాలలో ముందుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సంఘ ఎల్లయ్య, రజక సంఘం నాయకులు కూరెళ్ల బాలయ్య, ప్రశాంత్, నాయకులు కుంట సత్తయ్య, కుంట శ్రీనివాస్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ప్యాక్స్ చైర్మన్ తన్నీరు శరత్ రావు పరామర్శ



**బెజ్జంకి సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** మండలంలోని గుండారం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఎలుకంటి శ్రీనివాస్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవల మరణించగా, బుధవారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసిఎస్) బెజ్జంకి చైర్మన్ తన్నీరు శరత్ రావు, శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పీఏసిఎస్ డైరెక్టర్ ఎలకంటి తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ మాజీ మార్కెట్ డైరెక్టర్ కొని నర్సయ్య, మాజీ ఎంపీటీసీ తాళ్లపెల్లి భీమయ్య గౌడ్, ముత్యాల గాలిరెడ్డి, తాటికొండ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాసంగారి కుటుంబానికి ఎంపీ పరామర్శ



**సిద్దిపేట అర్బన్,సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి):-** బిజెపి సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్ అన్న సుధాకర్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు బుధవారం పార్టీ నాయకులతో కలిసి వెంకట్ కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం చెప్పారు.సుధాకర్ మృతి బాధాకరమన్నారు. పరామర్శించిన వారిలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ఉన్నారు.